



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 24 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 వెల : 5/-రూ ॥
VOLUME :1 ISSUE : 24 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI FRI 6 FEBRUARY 2026 PRICE : 5/- RS
Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

# మేరా...హుకుం...

## శివునికే... కంపుసెగ...




- శివయ్యకే శఠగోపం పెడుతున్న మున్సిపల్ కమీషనర్
- స్థానిక ఏమ్మెల్యే కు తెలియకుండానే అంత జరిగిందా...?
- ఏపీ డీప్యూటీ సి.ఎం. పవన్ కల్యాణ్ సనాతనం ముద్దు అంటారు.
- గూడెం లో సనాతన ధర్మానికే కంపుకొట్టిస్తున్న జనసేన ఏమ్మెల్యే
- కావాలనే అధికారులు హిందువులను రెచ్చగొడుతున్నారా..?
- శివాలయం పక్కనే టాయిలెట్స్?
- అభివృద్ధి పేరుతో హిందూ మనోభావాలపై దాడి!
- సులభ కాంప్లెక్స్‌లు ఉన్నా పింక్ టాయిలెట్స్ ఎందుకు?
- తాడేపల్లిగూడెంలో మున్సిపల్ అధికారుల కాసులు కక్కుర్తిపై ప్రజల ఆగ్రహం

వివరాలు 2లో..

తాడేపల్లిగూడెంలో శివాలయం సమీపంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు చేసిన ప్రయత్నం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. నిత్యం రద్దీగా ఉండే తాలుకా అఫీస్ పరిసర ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఇంచు మించూ ఇక్కడే ఉంటాయి... టౌన్ పోలీస్ స్టేషన్, ఎండీఓ ఆఫీస్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, తహాసీల్దార్ కార్యలయం, ట్రజరీ కార్యలయాలు ఉంటాయి. అన్నా క్యాంటిన్ వెనుక వైపు సులభ కాంప్లెక్స్ ఉంది. మరోక సులభ కాంప్లెక్స్ కూతవేటు దూరం కోర్టు ప్రక్కనే ఉంది. ఈ ప్రాంతంలో రెండు సులభ కాంప్లెక్స్‌లు అందుబాటులో ఉండగా, పవిత్ర శైవ క్షేత్రానికి అతి సమీపంలో మరో నిర్మాణం అవసరమా? అన్న ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు. శివరాత్రి వంటి మహా పర్వదినం సమీపిస్తున్న వేళ, వేలాది భక్తులు తరలివచ్చే శివాలయానికి ఇలాంటి నిర్మాణ ప్రతిపాదనలు రావడం హిందూ సమాజ మనోభావాలను పరిగణనలోకి తీసుకున్నారా? అనే సందేహాలను పెంచుతోంది. ఇది అభివృద్ధి ఆలోచన కంటే, పరిస్థితుల అంచనాలో లోపమా? అనే చర్చకు దారి తీసింది.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పలు సందర్భాల్లో సనాతన ధర్మ పరిరక్షణపై స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాంటి రాజకీయ నేపథ్యం ఉన్న ప్రాంతంలో, స్థానిక జనసేన ఎమ్మెల్యేకు ముందుగా సమాచారం లేకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారా? లేక ప్రజాప్రతినిధులతో సంప్రదింపులే జరగలేదా? అన్నది స్పష్టత కావాల్సిన అంశం. ఇక్కడ అసలు సమస్య నిర్మాణం కాదని, స్థలం ఎంపిక, ప్రజల భావోద్వేగాలు, పరిశుభ్రత ప్రమాణాలు. ఇవన్నీ పక్కన పెట్టి ముందుకెళ్లడం వల్లే ఈ వివాదం ఉత్పన్నమైందని విశ్లేషకులు అంటున్నారు.

తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఫిబ్రవరి 05 :



## బొగ్గు గనిలో పేలుడు... 16 మంది మృత్యువాత

- మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు
- ఘటనలో 16 మంది కార్మికులు మృతి
- మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

పెన్ పవర్ డెస్క్:మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాష్ఘె ప్రాంతం లోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, 16 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వార్తా సంస్థల కథనాల ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్-హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి

- మిగతా 2లో...



## తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారు

### ఢిల్లీలో వైసీపీ ఎంపీల మీడియా సమావేశం

- లడ్డూ నెయ్యిలో కొవ్వు ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్న వైసీపీ ఎంపీలు
- సీబీఐ, సిట్ నివేదికల్లో క్లీన్ చిట్ వచ్చిందని వెల్లడి
- సత్యశోధన పరీక్షకు సిద్ధమన్న టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి
- రాజకీయ లబ్ధి కోసమే కూటమి విషప్రచారం చేస్తోందని ఆరోపణ
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ కుట్రలన్న వైసీపీ


- మిగతా 2లో...

## వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు మేమే చెల్లిస్తాం



వివరాలు 2లో..

- ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యమని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ ఉండదని కీలక హామీ
- వైసీపీ ప్రభుత్వంలో పెండింగులో ఉన్న బిల్లులు కూడా చెల్లిస్తామని భరోసా
- పరుగెత్తే నీటిని నిలిపి భూగర్భ జలాలు పెంచాలని సంఘాలకు సూచన
- ప్రత్యామ్నాయ పంటలతో రైతుల ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి




### పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో

## భారత్ 'వాయు' గర్జన

- పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో వాయుసేన భారీ విన్యాసాలు
- ఫిబ్రవరి 27న జైసల్మేర్‌లో 'వాయు శక్తి 2026' పేరిట ప్రదర్శన
- 'ఆపరేషన్ సిందూర్' తరహాలో సాగనున్న ఎక్సర్‌సైజ్
- రఫేల్, సుఖోయ్, తేజస్, మిగ్-29 యుద్ధ విమానాలతో ప్రదర్శన
- తొలిసారిగా మిగ్-21 లేకుండా జరగనున్న వైమానిక విన్యాసాలు

వివరాలు 2లో..

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో గత ప్రభుత్వ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు.

- మిగతా 2లో...

### నిరసనల మధ్య... రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసంగం...

## విపక్షాల వాకౌట్



- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని ప్రసంగం
- మాజీ ఆర్మీ చీఫ్ నరవణే పుస్తకంపై చర్చకు పట్టుబట్టిన విపక్షాలు
- ప్రధాని మాట్లాడుతుండగా నినాదాలు.. సభ నుంచి వాకౌట్ చేసిన విపక్ష సభ్యులు
- వికసిత భారత్ లక్ష్యంగా దేశం ముందుకు సాగుతోందన్న ప్రధాని మోదీ
- భారత్‌తో వ్యాపారానికి ప్రపంచ దేశాలు ఆసక్తి చూపుతున్నాయని వ్యాఖ్య

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇస్తుండగా, విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

- మిగతా 2లో...



### వాణిజ్య ఒప్పందంపై త్వరలో

## ఉమ్మడి ప్రకటన

- రెండు దేశాల నుంచి వచ్చే వారంలో సంయుక్త ప్రకటన
- ఒప్పందానికి సంబంధించి ముసాయిదా తుది రూపు సిద్ధమవుతోందని వెల్లడి
- మార్చి నెల మధ్యలో సంతకాలు జరిగే అవకాశముందన్న పీయూష్ గోయల్

- మిగతా 2లో...

## సత్యసాయి నగర్ లో చోరీ.



తిరుపతి, పెన్ పవర్, ఫిబ్రవరి 5.
తిరుపతి రూరల్ మండలంలోని సత్య సాయి నగర్ లోని ఓ ఇంటిలో దొంగ చొరబడి వెండి, బంగారు, నగదు రోజుకి వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. తిరుపతి రూరల్ పోలీసుల వివరాల మేరకు..... ఎంబీఏ పూర్తి చేసుకుని ఉద్యోగ అన్వేషణలో వున్న యువతి తనసొంత ఇంటిలో ఒంటరిగా నివాసముంటుంది. అయితే యువతి గీత అనారోగ్య కారణంగా పుత్తూరులో ఉంటున్న నలిని స్నేహితురాలు వద్దకు ఈనెల 27న వెళ్ళింది. కాగా గురువారం ఉదయం ఇంటికి చేరుకోవడంతో తలుపులు తెరచి ఉండడాన్ని గమనించి ఇంటిలోకి వెళ్లి వేతక సాగింది. బీరువాలో ఉన్న 30000 నగదు, తన తల్లికి సంబంధించిన 16 గ్రాముల బంగారు నగలు 250 గ్రాముల వెండి నగలు అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించింది. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందా ఆధ్వర్యంలో క్లూస్ టీం చేరుకొని ఆధారాలు సేకరించారు. అయితే బాధితురాలు గీత ఫిర్యాదు మేరకు ఎస్సై జ్యోతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చోరీ చేసిన నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలు సాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.


# పెన్ పవర్

రాయలసీమ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।


## సాగునీటి సంఘాల సదస్సుకు తరలిన టీడీపీ నేతలు

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 5
అమరావతి పరేడ్ గ్రౌండ్స్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సాగునీటి సంఘాల అధ్యక్షుల సమావేశానికి గురువారం జలదంకి మండలం నుండి టిడిపి నేతలు ప్రత్యేక బస్సులో తరలి వెళ్లారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు జలదంకి మండల టిడిపి అధ్యక్షుడు మునగాల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు బస్సులలో సదస్సుకు బయలుదేరి వెళ్లారు.
ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మునగాల తిరుమలరెడ్డి, సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులిగుంట మధుమోహన్ రెడ్డి, టిడిపి సీనియర్ నేత వంటేరు జయచంద్ర రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ముచ్చాల మధుసూదన్ రెడ్డి, మాట్లాడారు. గతంలో నిర్వీర్యమైన సాగునీటి సంఘాల బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేసి సాగునీటి సంఘాలకు పునర్జీవనం తెచ్చాడన్నారు. సదస్సులో మండలానికి చెందిన రైతుల సమస్యలు, కాలువల అభివృద్ధి, పూడికతీత పనులు తదితరాలను సదస్సు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. సాగునీటి సంఘాలు ఎలా పని చేయాలి, చెరువులు కాలువలను ఎలా అభివృద్ధి




చేయాలి, రైతులకు సాగునీటి సమస్యలు లేకుండా ఎలాంటి పనులు చేపట్టాలి వంటి రైతాంగానికి మేలు చేసే ప్రణాళికలు ఈ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు తెలియజేస్తారన్నారు. 878 కోట్లతో కాలువలు నిర్వహణ, పూడికతీత పనులు, చివరి భూములకు సైతం సాగునీరు అందించడం లాంటి అభివృద్ధి పనులను ఈ సదస్సులో తెలియజేయడం తమకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు. రైతుల సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇరిగేషన్ మినిస్టర్ నిమ్మల రామానాయుడు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,టిడిపి నేతలు పూనూరు భాస్కర్ రెడ్డి, జాజుల శివరామయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## క్షణికావేశంలో భార్యపై భర్త కత్తితో దాడి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 5
బిట్రగుంట విశ్వనాథరావుపేట లో భార్యపై భర్త కత్తితో దాడి చేసినట్లు కావలి డిఎస్పి పి శ్రీధర్ తెలిపారు. గురువారం డిఎస్పి కార్యాలయంలో డి.ఎస్.పి మీడియా సమావేశం లో మాట్లాడారు. గుంజి వెంకట శేషారావు అనే వ్యక్తి బిట్రగుంట రైల్వే లో లోకో పైలట్ గా పనిచేస్తున్నాడన్నారు. సోషల్ మీడియాలో శేషారావుకు వైజాగ్ కు చెందిన కరుణ కుమారి అనే మహిళతో పరిచయం అయిందన్నారు. శేషగిరిరావుకు భార్య శ్రీలేఖ, కుమార్తె ఉన్నారన్నారు. వారిని శేష రావు గత ఐదు సంవత్సరాలు క్రితం వదిలివేశాడని అన్నారు అయితే శేషారావు భార్య కుమార్తెను వదిలివేసి సోషల్ మీడియాలో పరిచయమైన కరుణ కుమారితో గత మూడు సంవత్సరాలుగా బిట్రగుంట లోని విశ్వనాథరావుపేటలో సహజీవనం చేస్తున్నారన్నారు. వీరి మధ్య ఇటీవల తరచుగా గొడవలు జరుగుతున్నాయని అన్నారు. అలాగే గత రాత్రి మొదలైన గొడవలో ఇంట్లో ఉన్నటువంటి కూరగాయలు కత్తితో కరుణ కుమారి మెడ పై శరీరంపై శేషారావు దాడి చేశారన్నారు. విషయం తెలుసుకున్న బిట్రగుంట ఎస్సై ఎన్ ప్రభాకర్ తన సిబ్బందితో కరుణ కుమారిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు నారాయణ ఆసుపత్రికి తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందన్నారు.




## అన్నవరంలో రైతులకు శిక్షణా కార్యక్రమం


కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 5
జలదంకి మండలం అన్నవరం గ్రామంలో గురువారం గ్రావీ =ఖవ్ 25-26 పథకం కింద రైతులకు వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు ఎస్ రామ మోహన్,యు. గీతా కుమారిలు మాట్లాడుతూ వరిలో అధిక మోతాదులో యూరియా వాడకం వల్ల జరిగే అనర్థాలు పొటాష్ ఎరువులు వేసుకోవడం వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు. సమగ్ర పోషక యాజమాన్యం జీవన ఎరువులు మరియు జీవ శిలీంద్ర నాశినుల యొక్క ఉపయోగాలు తెలియజేశారు. సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిన సాధించవచ్చు అని తెలియజేశారు.ఖఎఖ శాస్త్రవేత్త అనూష మాట్లాడుతూ మట్టి నమూనాల సేకరణ వాటి ప్రాముఖ్యత గురించి




వివరించారు. మండల వ్యవసాయ అధికారి వీ. శ్రీవాణి మాట్లాడుతూ ఈ- క్రాప్ నమోదును రైతులే సొంతంగా మొబైల్లో చేసుకోవచ్చని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## శ్రీరాముడు గుడి ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఎమ్మార్పీఎస్ ఆందోళన తాసిల్దార్‌కు వినతిపత్రం

శ్రీకాళహస్తి ,పెన్ పవర్, ఫిబ్రవరి ,05 :
శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంఎం వాడలో సర్వే నంబర్ 197/2లో ఉన్న 47 సెంట్ల శ్రీరాముడు గుడి ప్రభుత్వ భూమి అక్రమ ఆక్రమణలకు గురవుతోందని ఎమ్మార్పీఎస్ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు పాలూరి వెంకట ముని ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ మేరకు గురువారం ఆయన శ్రీకాళహస్తి మండల తాసిల్దార్ అనిల్‌కు వినతిపత్రం అందజేస్తూ, అక్రమ దారుల నుంచి ప్రభుత్వ భూమిని రక్షించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ఆస్తుల పరిరక్షణకు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.







## జాతీయ బంగారు పతకం విజేతను సన్మానించిన ఆత్మకూరు ఆర్డీవో బి.పావని

ఆత్మకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 5.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థి సయ్యద్ మొహిద్దిన్ ఖాదరి పెన్కాక్ సిలాట్ అనే యుద్ధకళ పోటీలో నేషనల్ ఛాంపియన్షిప్ లో పాల్గొని జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించిన విషయం తెలుసుకున్న ఆత్మకూరు ఆర్డీవో మేడం బి.పావని నేడు సయ్యద్ మొహిద్దిన్ ఖాదరి మరియు వారి కుటుంబ సభ్యులను తన కార్యాలయానికి ఆహ్వానించి సయ్యద్ మొహిద్దిన్ ఖాదరి ను అభినందిస్తూ ఘనంగా సత్కరించి ప్రోత్సాహక బహుమతిని అందించారు. వీరితోపాటు వీరి కోచ్ సాయి ను మరియు విద్యార్థి తల్లిదండ్రులు సయ్యద్, జలీల్ , సయ్యద్ ఆయిషా బేగం మరియు ఈ విద్యార్థి చదివే మేధా స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య ను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ఆర్డీవో బి పావని మాట్లాడుతూ ఎంతో కష్టతరమైన వైవిధ్యమైన యుద్ధకళ పోటీలో జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించడం ఆత్మకూరుకు గర్వకారణం అని ఇటువంటి పతకాలు మరిన్ని సాధించి ఆత్మకూరుకు, నెల్లూరు జిల్లాకు, ఆంధ్రప్రదేశ్ కు మంచి పేరు నిలబెట్టాలని ఆర్డిఓ అభినందించారు.. తమను అభినందించిన ఆర్డిఓ మేడం మొహిద్దిన్ ఖాదిరి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలుపుతూ వారిని సత్కరించారు.. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ బిడ్డను ఘనంగా సత్కరించిన ఆర్డీవో రుణపడి ఉంటామని అలాగే అవార్డు అందుకున్న సందర్భంగా తమను అభినందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో తండ్రి జలీల్ పాఠశాల సిబ్బంది ఇందిరా, రహీం తదితరులు పాల్గొన్నారు..



## కళ్ళ అద్దాలతో ఆరోగ్యం, కంటిచూపు పొందవచ్చు



నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 5. తాళ్లూరి అవినాష్,
32 వ డివిజన్ కార్పొరేటర్. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్, క్యాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, వియాని హోమ్ సంయుక్త ఆధ్వర్యంలో స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి ఆర్థిక సహకారంతో గురువారం, డైకస్ రోడ్ సెంటర్లోని వియాని హోం నందు 35 మందికి ఉచితముగా కంటి అద్దములు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరి అవినాష్ మాట్లాడుతూ కళ్ళ అద్దాలు అందానికే కాదని, ఆరోగ్యానికి, కంటిచూపుకు అని అన్నారు. గతవారం వైకుంతపురంలో స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారు కంటిపరీక్షలు నిర్వహించిన పేదవారికి ఈరోజు కళ్ళఅద్దాలు అందజేస్తున్నారని, కంటి శస్త్ర చికిత్సలు అవసరమైనవారికి ఉచితముగా ఆపరేషన్ చేస్తామని హామీ ఇచ్చారని, కంటి అద్దాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొత్తగా కంటి అద్దంములు వాడే వారికి ఏదైనా ఇబ్బంది కలిగితే, అవసరమైతే డాక్టర్ ను సంప్రదించాలని ఆయన సూచించారు. కళ్ళ గురించి ఎలాంటి అశ్రద్ధ చేయరాదని, సరైన సమయానికి నిపుణులను సంప్రదించాలన్నారు.
ఫాదర్ రాసారియో మాట్లాడుతూ పీ.హెచ్.పీ అసోసియేషన్, స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారిని ఒప్పించి నిరుపేదల కంటి సంరక్షణ కొరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నందుకు, అద్దములు అందజేసినందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ తాళ్లూరి అవినాష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అనుముల జయప్రకాష్, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, జిల్లా పి.హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, వియాని హోమ్ సిస్టర్స్ రమ, జయ, హాస్పిటల్ మేనేజర్ రాంబాబు పిఆర్వో వెంకటేష్ ఆశాలు విజయ్ మస్తానమ్మ దరితరులు పాల్గొన్నారు





# విద్యాంజలి పథకంపై ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ

పలమనేరు,పెన్ పవర్,ఫిబ్రవరి 05,

పలమనేరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం అమలులో ఉన్న విద్యాంజలి కార్యక్రమంపై ఉపాధ్యాయులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని ఎంఇఓ లీలారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పెర్సన్లుగా ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాబ్జు సాహెబ్, కూర్మాయి పాఠశాల ఉపాధ్యాయులు యతీష్ పాల్గొని విద్యాంజలి కార్యక్రమ లక్ష్యాలు,అమలు విధానం,ప్రజల భాగస్వామ్యం ప్రాధాన్యతపై సమగ్రంగా శిక్షణ అందించారు.సమావేశంలో ఎంఈఓ లీలరాణి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యాంజలి కార్యక్రమానికి ప్రజల సహకారం కూడా అవసరం అన్నారు. పూర్వవిద్యార్థులు, దాతలు,స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.మరో ఎంఈఓ సి.బాలసుందరం మాట్లాడుతూ.. తరగతి గదుల మరమ్మతులు, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు,డిజిటల్ విద్యావనరులు, గ్రంథాలయాల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించాలన్నారు.ఈ సందర్భంగా విద్యాంజలి కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని అధికారులు సూచించారు. ఇందులో నాగమణి చారిటబుల్ ట్రస్ట్ శ్రీపురం సీతారామయ్య ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఎంపేడు పి హెచ్ సి లో సి ఎస్ ఆర్ నిధులతో రక్షిత మంచినీటి ప్లాంట్ ప్రారంభం.






శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,ఫిబ్రవరి, 05 :

శ్రీకాళహస్తి మండలం ఎంపేడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి)లో ఇండోస్ కాఫీ వర్క్స్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధుల కింద రక్షిత మంచినీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పి హెచ్ సి హాస్పిటల్‌ను మరింత అభివృద్ధి చేస్తామని, అవసరమైన పరికరాలను త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు.అలాగే శ్రీకాళహస్తి జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి హాస్పిటల్‌కు రెండు లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలు అందించేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ రమేష్ నాయుడు, పి హెచ్ సి సిబ్బంది, ఇండోస్ కాఫీ వర్క్స్ ప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మీకు కావాలంటే దీనికి హైలైట్ హెడ్‌లైన్, చిన్న న్యూస్ వెర్షన్, లేదా రాజకీయంగా బలంగా కూడా తయారు చేసి ఇవ్వగలను..

# సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### -ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



నాయుడుపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 5

సూళ్లూరుపేట నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం టిడిపి నేత పార్థసారథిలతో కలిసి కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు విషయమై కలెక్టర్ చర్చించారు.అనంతరం నిధులు మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.



# వి బి జి రామ్ చట్టాన్ని రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి....





విడవలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 5.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా విడవలూరు మండలం చౌక చర్ల లో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంచి కొత్తగా తీసుకొచ్చిన వి బిజీ రాంజీ చట్టంతో పేదలకు జరుగు నష్టాలు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా బి కె ఎం యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి లీలా మోహన్ నంది పోగు రమణయ్య లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదలకు సంజీవని లాగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని రద్దుచేసి వికసిత్ భారత్ వీరామ్ జి పేరు తో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ పేదల కడుపు కొడుతుందని దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కొత్తగా తీసుకొచ్చిన పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రతి పేదవానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని అదేవిధంగా ఒకరోజు వేతనం 800 ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంతకుముందు అలాగే కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇచ్చే లాగ కొనసాగించాలని వారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నీరుగార్చి పేదలకు దక్కకుండా చేసే ప్రయత్నం విరమించుకోవాలని లేని పక్షంలో గ్రామీణ ప్రాంత ప్రజలలో పెద్ద ఎత్తున తిరుగుబాటు వస్తున్నదని తెలిపారు అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలు వలసలు పోకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా ఇంతకుముందు ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కచ్చితంగా కల్పించాలని ఉండగా ఇప్పుడు తీసుకువచ్చిన కొత్త చట్టంలో అవసరమైన పని కల్పించాలని మార్పు చేయడం పేదలను మోసం చేయడమే అని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దండు కామేశ్వరరావు ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుది విజయ్ కుమార్ తాళ్ల సీనయ్య గ్రామంలోని వ్యవసాయ కార్మికులు తువ్వూరు సుబ్రహ్మణ్యం చల్ల మోష జీవిత అంజమ్మ మహేశ్వరి రమణమ్మ రేవతి తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేకుండా రీల్స్ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### బిఇంస్టాగ్రామ్ ద్వారా "లక్కీడ్రా" మోసం.- బీఎండబ్ల్యూ కారు స్వాధీనం.

తిరుమల, పెన్ పవర్,ఫిబ్రవరి 5.

తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట ఇద్దరు యువకులు అనుమతి లేకుండా లక్కీ డ్రా లో గెలుపొందినవారికి బీఎండబ్ల్యూ కారు బహుమతి గా ఇస్తామంటూ రీల్స్ చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు తిరుమల వన్ టౌన్ పోలీసులు. లాటరీని ప్రమోట్ చేసే వీడియో ను చిత్రీకరించి, దానిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడానికి గుర్తించిన టిటిడి విజిలెన్స్ పోలీసులు తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్.,గారి ఉత్తర్వుల మేరకు, తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐలు శ్రీ డి. రమేష్ బాబు, శ్రీ సి. చలపతి మరియు సిబ్బందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన హైదరాబాద్‌కు చెందిన గోలి అనిల్ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి దీవీఔ కారు (=వస్త్రు. చీశీ. ుూ07జవీ7007) ను స్వాధీనం చేసుకున్నారు.

గోలి అనిల్, సిద్దమోని నరేందర్ ఇద్దరూ కలిసి ×అర్ఖుస్త్రతీఖుఎ వేదికగా "లక్కీ డ్రా" పేరిట ప్రకటనలు నిర్వహిస్తూ, ప్రజలను నమ్మించేందుకు గాను తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట వీడియో చిత్రీకరించి, వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేసినట్లు కనుగొన్నామన్నారు ఇదే "లక్కీ డ్రా" వ్యవహారంలో భాగస్వామిగా ఉన్న సిద్దమోని నరేందర్ పై ఇప్పటికే హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయగా ప్రస్తుతం జైలులో ఉన్నట్లు తెలిపారు.

**తిరుపతి జిల్లా పోలీసులు హెచ్చరిక.**

ప్రతి భక్తుడు తిరుమల పవిత్రతను కాపాడే విధంగా ప్రవర్తించాలి. అనుమతి లేకుండా వీడియోలు చిత్రీకరించడం, రీల్స్ తయారు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం,వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించడం,స్వలాభం కోసం పవిత్ర స్థలాల గౌరవాన్ని భంగం కలిగించడం. వంటి చర్యలకు పాల్పడితే, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిరుపతి జిల్లా ఎస్పీ హెచ్చరించారు.




# సమాజ సేవలో విద్యార్థులు భాగస్వాములవ్వాలి

### డీఎస్పీ నరసింహమూర్తి పిలుపు





శ్రీకాళహస్తి ,పెన్ పవర్, ఫిబ్రవరి,05 :

సమాజ సేవలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక ఆర్పీబీఎస్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ శిక్షణ శిబిరాన్ని ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, నవ సమాజ నిర్మాణంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణ పొందిన స్కౌట్స్ మాస్టర్లు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం, బాధ్యతాయుత పౌరసత్వం వంటి విలువలను పెంపొందించాలని సూచించారు. రానున్న శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు, లీడర్ ఆఫ్ ది కోర్స్ జి. వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, జిల్లా ఇన్‌చార్జి కార్యదర్శి జి. విజయకుమార్, యూత్ ఛైర్మన్ ఎస్కే అజారుద్దీన్, రాష్ట్ర పరిశీలకులు డి.ఎల్. నారాయణ, స్కౌట్స్ మాస్టర్లు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ మాకు వద్దు బుచ్చి. చెన్నూరు రోడ్డు వ్యాపారస్తులు





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 5.

కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం లోని చెన్నూరు రోడ్డు విస్తరణలో 60 అడుగుల రోడ్డును అమలు పరిచేందుకు మాస్టర్ ప్లాన్ రూపుదిద్దుకోవడంపై చెన్నూరు రోడ్డు వ్యాపారస్తులు అందరూ కలసి మాస్టర్ ప్లాన్ మాకు వద్దు అని నినాదాలు చేస్తూ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఈ మాస్టర్ ప్లాన్ ను ఎత్తివేసి, ముందుగా ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. దేనివల్ల అయితే ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందో ముందు వాటిపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరారు.

దీనిపై బుచ్చి నగర కమిషనర్ సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కార మార్గాలు చూస్తామన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో చెన్నూరు రోడ్డు వ్యాపారస్తులు పాల్గొన్నారు

# 1 కోటి 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు

## ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి





నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 5.
నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోనీ కొత్తవెల్లంటి గ్రామంలో 1 కోటి 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.
కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో 370 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. గ్రామ ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చేసేందుకు త్రీఫేస్ కరెంట్ పనుల ద్వారా నిర్విరామంగా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుంది.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. మాటకు కట్టుబడివుండే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తోడుగా, అండగా ఉంటాం.రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారికి, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ ఆనం రామ నారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో నెల్లూరు ఏ.ఎం.సి. చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ తురుమెల్ల లక్ష్మమ్మ జెడ్పి కోఆప్షన్ మెంబర్ అల్లాబక్షు యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు రెడ్డి టిడిపి నాయకులు వెంకటరమణ రెడ్డి ఆదిత్య రెడ్డి మారం శ్రీనివాసులురెడ్డి కైపు కృష్ణారెడ్డి పరంధామిరెడ్డి మారం కృష్ణారెడ్డి కట్ట ధర్మయ్య కట్ట వెంకటేశ్వర్లు రామారావు ఉదయలు రెడ్డి పలగాని శివకుమార్ రెడ్డి నవీన్ కాలయ్య పుల్లారెడ్డి నారప్ప రెడ్డి కంటాభత్తిన అశోక్ రెడ్డి పేరం కృష్ణారెడ్డి వెంకటేశ్వర్లు రాజగోపాల్ చలంచర్ల వెంకటేశ్వర్లు సిపిఎం పార్టీ నాయకులు చెంచయ్య జనార్ధన్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

# ఆశాలకు అన్ని సంక్షేమ పథకాలు అందాలి

## 12న జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశాలు పాల్గొనండి.... -సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర....

పత్తికొండ పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
పత్తికొండ:పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామం నందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముందు ఆశ వర్కర్ల సమావేశం నిర్వహించి 12న జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును డాక్టర్ రాఘవ నాయుడుకు అందించారు. ఈ సమావేశానికి ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకురాలు స్వాతి, అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో ఆశా కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆశా కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని 26వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఆశల నియామకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని ఆరోగ్య రంగానికి జిడిపి లో 6% నిధులు కేటాయించాలిని కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్చాలని. సమాన వేతనం, ఇతరసౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ, అమ్మకాన్ని ఆపాలని. ప్రజా సంపదను



కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.లేబర్ కోడ్స్ రద్దుచేయాలని. కార్మిక చట్టాలను పటిష్ట పరిచి 29 చట్టాలను పునరుద్ధరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, కేశమ్మ, నాగవేణి, కొండమ్మ, రంగమ్మ, పుష్ప, వెంకటలక్ష్మి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటాం. -ఏ ఐ.వై ఎఫ్ డిమాండ్

ఎమ్మిగనూరు పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇస్తామని ఆపద్దపు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని నిరసిస్తూ,ఫిబ్రవరి 6న కలుగొట్లలో జరిగే సభను అడ్డుకుంటామని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పీ రాజీవ్ జిల్లా సమితి సభ్యులు ఎ రాజు.పత్రికా సమావేశంలో హెచ్చరించారు ఈ సందర్భంగా పి రాజీవ్ ఎం రాజు. చిన్న లు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రత్యేక జాబ్ క్యాలెండర్ పిలుస్తామని,రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల పూర్తి చేస్తామని ఎన్నికల్లో తప్పుడు హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఓర్వకల్లును పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసి యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని గొప్పలు చెప్పుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లెక్క వలసలు వెళ్లే పరిస్థితి నెలకుంది. చదువుకున్న యువత నోటిఫికేషనల్ల కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్స్ లో మగ్గుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఓర్వకల్లు



పరిశ్రామిక హబ్ లో స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ దాదాపు ₹6,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల హామీ జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి గుర్తు చేసేందుకు ఫిబ్రవరి 6న కలుగోట్లలో జరిగే చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు చిన్న తదితరులు పాలొగొన్నార

# 450 బస్తాల రేషన్ బియ్యం సీజ్..

## స్వాధీనం చేసుకున్న బియ్యం బస్తాల వద్ద అధికారులు..

బాపట్ల జిల్లా, ఇన్చార్జి రేపల్లె పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
భట్టిప్రోలు మండలం గొరిగపూడిలోని ఓ ప్రైవేటు గోదాంపై విజిలెన్స్, పౌరసరఫరాల అధికారుల బుధవారం రాత్రి దాడి చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన 450 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీటీ ఓంకార్ తెలిపారు. వీటిని అక్రమంగా నిల్వ చేసిన నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. దాడుల్లో స్థానిక రెవిన్యూ పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు...!





# టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలిగా బాధ్యతల తర్వాత తొలి సందర్శన.





శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా శ్రీకాళహస్తి క్షేత్రానికి విచ్చేసిన శ్రీమతి పనబాక లక్ష్మికి పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం లభించింది. స్థానిక నేతల నివాసంలో ఆమెను సాదరంగా ఆహ్వానించగా, అనంతరం నియోజకవర్గ టిడిపి కేడర్‌తో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపిని ప్రజల మధ్య మరింత బలంగా నిలబెట్టడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ఉద్యమాత్మకంగా పనిచేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు

# కూటమి పాలనపై నమ్మకంతో

## వైసీపీకి షాక్ టీడీపీలో భారీ చేరికలు.







శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,ఫిబ్రవరి, 05 :
శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అభివృద్ధి ప్రస్థానానికి ఆకర్షితులై ఎం.పేడు గ్రామానికి చెందిన సుమారు 150 మందికి పైగా వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి చేరారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు ఈశ్వర రెడ్డి, రవీంద్ర రెడ్డి సహా వారి అనుచరులకు పసుపు కండువాలు కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి ఈ భారీ చేరికలు నిదర్శనమని పేర్కొన్నారు. అభివృద్ధిలో భాగస్వాములుగా మారేందుకు ముందుకు వచ్చే ప్రతి ఒక్కరికీ పూర్తి మద్దతు ఉంటుందని, సమిష్టిగా కృషి చేసి శ్రీకాళహస్తిని ప్రగతి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.

# నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం మేయర్ చాంబర్లో కార్పొరేషన్ ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్,హౌసింగ్ విభాగం అధికారులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 5.
నియోజకవర్గం శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు కమిషనర్ వై.ఓ నందన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ ల ఆశీస్సులతో ఇటీవల రూరల్ నియోజకవర్గంలో 25 కోట్ల రూపాయలతో 240 అభివృద్ధి పనులకు శంఖు స్థాపన చేశామని తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ అత్యంత నాణ్యతతో నిర్దేశించిన సమయంలోపు పూర్తయ్యేలా ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు అధికారులతో సమీక్షించామని తెలిపారు. రూరల్ నియోజకవర్గం పరిధిలో దోమల బెడదను నివారించేందుకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని చర్యలను క్రమంతప్పకుండా తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.
మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని 26 డివిజన్లలో అభివృద్ధి పనులు నాణ్యతతో అత్యంత వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించనున్నామని, అందులో భాగంగా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేసామని తెలిపారు.
జిల్లా మంత్రులు పి. నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి లు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ల నాయకత్వంలో రూరల్ నియోజకవర్గంలో ప్రజలకు అన్ని మౌలిక వసతులను కల్పించి ఆదర్శంగా తీర్చిదిద్దబోతున్నామని మేయర్ ప్రకటించారు.
కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం పరిధిలో నిర్దేశించిన అన్ని అభివృద్ధి పనులను సంకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షిస్తామని తెలిపారు ఈ సమావేశం లో నెల్లూరు నగరపాలిక సంస్థ అన్ని విభాగాల ఉన్న అధికారులు పాల్గొన్నారు





## 23వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గంగావతి ఎన్నికల ప్రచారం

జహీరాబాద్) పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
జహీరాబాద్ మున్సిపాలిటీ హౌజింగ్ బోర్డు కాలనీ 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆర్. గంగావతి వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలిసి ఆశీర్వాదం కోరారు. తాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలకు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇస్తే 23 వ వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్లి, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి 8 వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

-; కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుర్గమ్మ భీమయ్య

-; వార్డు అభివృద్ధి తమ ఏకైక లక్ష్యం

జహీరాబాద్ (ప్రతినిధి) పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
ఈనెల 11వ జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న దుర్గమ్మ భీమయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తమ వార్డు ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకే తాము కృషి చేస్తాం అన్నారు. తమ వార్డు అభివృద్దె తమ ధ్యేయమని అన్నారు ఈనెల 11న జరగబోయే ఎన్నికల్లో తమ గుర్తు అయిన చేతి గుర్తుకు ఓట్లు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. అంతేకాకుండా తాము గెలిచిన వెంటనే వార్డు ను అన్ని విధాలుగా కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరిగే విధంగా పనిచేస్తానని అన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా:

-మద్దూరి సునీతా జగదీశ్వర్



కోహిర్ ) పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
కోహిర్ మున్సిపాలిటీ 9వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మద్దూరి సునీతా జగదీశ్వర్ ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె హామీ ఇచ్చారు. గురువారం 9వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఒక్కసారి అవకాశం ఇస్తే 9 వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తూ, ప్రజలు తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## 20వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి విజయ రాజు జోరుగా ఎన్నికల ప్రచారం

జహీరాబాద్) పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
జహీరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 20వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయ రాజు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జహీరాబాద్ ఎమ్మెల్యే తనయుడు మిథున్ రాజ్ తో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలిసి ఆశీర్వాదం కోరారు. ఈ సందర్భంగా విజయ రాజు మాట్లాడుతూడ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అధికారం కోసం కాకుండా అభివృద్ధి కోసమే ప్రజల ముందుకు వచ్చామని ఆమె స్పష్టం చేశారు. 20 వ వార్డు సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని, అవినీతి రహిత పాలన అందించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి ఇంటికి న్యాయం చేసే విధంగా పాలన సాగిస్తామని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటిస్తామని తెలిపారు. ప్రజల విలువైన ఓటును కారు గుర్తుపై వేసి బీఆర్ఎస్ పార్టీ ని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 19 వ వార్డులో ప్రచారాన్ని నిర్వహిస్తున్న అరవింద్

జహీరాబాద్) పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
జహీరాబాద్ పట్టణంలోని 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరవింద్ తన వార్డు ప్రజలతో మమేకమై అందరితో కలిసి మెలిసి ప్రతి గడప గడప తిరుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి భారీ మెజారిటీ అందించాలన్నారు. వార్డులో భారీ జనసంద్రోహంతో గడప గడప తిరుగుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కరపత్రాన్ని పంచుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ అందించగలరని ఓటరు మహాషయులను విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందజేస్తుందని అందువలనే ప్రజలందరూ కాంగ్రెస్ వెనకానే ఉన్నారని, బిఆర్ ఎస్ పార్టీ కనుమరుగై పోతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, మహిళలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.
?

## ప్రచారంలో దూసుకెళ్తున్నా 25వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ముస్తఫా

జహీరాబాద్) పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
జహీరాబాద్ మున్సిపాలిటీ 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముస్తఫా ఎన్నికల ప్రచారంలో దూసుకెళు న్నారు. వార్డులో ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలుసుకుని, తమ సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆశీర్వాదం కోరుతున్నారు. ప్రజల స్పందన ఉత్సాహభరితంగా ఉండటంతో ప్రచారానికి మంచి ఆదరణ లభిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ.. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. మహిళలు, యువత, పేద వర్గాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. అవకాశం ఇస్తే 25వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహ్మద్ వాసిమ్, సయ్యద్ షౌకత్, నజీర్ లాల్, షేక్ అర్బస్, నాసర్ ఖాన్, సయ్యద్ పాషా సాహెబ్, రియాజ్ ఖాన్, సద్దాం, రహిస్, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అదరించండి... అభివృద్ధి చేస్తాం

## 30 వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సోమ నాగజ్యోతి

-జహీరాబాద్) పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
.జహీరాబాద్ పట్టణం లో తాను తన భర్త డాక్టర్ చంద్రశేఖర్ వైద్యశాలను ఏర్పాటు చేసి ఎంతోమంది యువతకు ఉపాధితో పాటు మెరుగైన సేవలు అందించి తమ వంతు సహాయం చేయడం జరుగుతుందని 30 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సోమ నాగజ్యోతి అన్నారు.ఆమె మాట్లాడుతూ తన భర్త డాక్టర్ చంద్రశేఖర్ వివిధ రకాల పదవులు నిర్వహించే సామాజిక సేవ చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. తాను వైద్యశాలతో పాటు కుటుంబ సభ్యులను చూసుకుంటూ తన వద్దకు వచ్చిన వారికి తన వంతు సహకారంతోపాటు కూడా వైద్య సహాయం అందించినందువల్లనే తనకు ఈరోజు కాంగ్రెస్ పార్టీ నుండి అరుదైన గౌరవం లభించిందని అన్నారు. పార్టీ ఆదేశాలు సూచనల మేరకు తాను కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందుతానని ఆశాభావం వ్యక్తం చేశారు. తన వార్డులోని ఓటరు మహాశయుల వద్దకు ఇప్పటికే వెళ్లి కలుసుకొని వారందరి ఆదేశాల మేరకే కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని అన్నారు. తనకు తన వార్డులోని ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తనను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బి ఫారం అందించినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనాభాయ్

జహీరాబాద్) పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
జహీరాబాద్ పట్టణంలోని రంజోల్ 6 వవార్డులో భారీ జనసంద్రోహంతో గడప గడప తిరుగుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కరపత్రాన్ని పంచుతూ 6 వ వార్డు అభ్యర్థి జనాభాయ్ వీరయ్య గౌడ్,నరేష్ గౌడ్ యువ జన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీ అందించగలరని ఓటరు మహాషయులను విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందజేస్తుందని అందువలనే ప్రజలందరూ కాంగ్రెస్ వెనకానే ఉన్నారని తన కుమారుడు నరేష్ గౌడ్ చేసిన సేవ కార్యక్రమాలు చూసి ప్రజలు సంతోషిస్తున్నారు అన్నారు,ఈ కార్యక్రమంలో 6 వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు



## తేనేటి విందులో సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, పెన్ పవర్, ఫిబ్రవరి, 05 : : ఢిల్లీ పర్యటనలో భాగంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి తేనేటి విందు కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ తో మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన సభ్యులతో కలిసి పాల్గొన్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు

## సమాజ భాగస్వామ్యంతో విద్యాభివృద్ధి

కడియం పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
మండల కేంద్రం కడియం ఉన్నత విద్యా పాఠశాలలో ఒకరోజు శిక్షణా విద్యాంజలి 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంఈఓ మణికుమార్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా మణికుమార్ మాట్లాడుతూ పాఠశాలలో చదివి, ఉన్నత స్థానాల్లో వెళ్లిన విద్యార్థులు మరియు రిటైర్డ్ ఉద్యోగులు, దాతలను, మరియు స్వచ్ఛంద సంస్థలు పాఠశాల అభివృద్ధి విషయంలో సహకారం తీసుకోవాలన్నారు. సహకారం అందించే దాతలను విద్యాంజలి 2.0 పోర్టల్ లో నమోదు చేసుకోవాలన్నారు.దాతలు నుండి పాఠశాలకు అవసరమగు వస్తువులను అలాగే అన్ని రంగాలలో ఉచితంగా విద్యాబోధనలో సహకారం తీసుకోవాలన్నారు స్వచ్ఛందంగానే బయట వ్యక్తులు విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 వై నాగేశ్వరరావు, డైట్ లెక్చరర్ ఎన్ఎస్సిహెచ్ రోశెట్టి, కాంప్లెక్స్ హెచ్ఎం టి సత్యనారాయణ మరియు మండలంలో గల 49 ప్రాథమిక మరియు ఉన్నత విద్యా పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రొహిబిషన్ & ఎక్సైజు సర్కిల్ ఇన్స్పెక్టరు, సదరు కావలి టౌన్, 33, 34వ వార్డు కళుగోళమ్మ పేట నివాసితులు వినతి

కావలి, పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
33,34 వార్డులకు సమీపములో విజయ టవర్స్ (లతా థియేటర్ ప్రక్కన) ప్రక్కన కొత్తగా వైన్ షాపు పెడతున్నారని తెలిసినది.కొత్తగా ఏర్పాటు చేయదలచిన వైన్ షాప్ అతి సమీపములో శ్రీ పోలేరమ్మ దేవస్థానము, కళుగోళ శాంభవి అమ్మవారి దేవస్థానము, 8వ వార్డు మునిసిపల్ హైస్కూలు, నలంద టాలెంట్ స్కూలు, శ్రీరాం చిన్నపిల్లల ఆసుపత్రి, గూగుల్ కిడ్స్ ప్లేస్కూలు గలవు. దీని వలన 33, 34 వార్డు కళుగోళమ్మ పేట నివాసితులు, పెద్దలు ఆడవారు పిల్లలు సంచరించే వీలుకూడా లేదు. నిత్యం గుడికి, బడికి ఆసుపత్రికి వెళ్ళేవారికి తీవ్ర అసౌకర్యము కలుగును. గతంలో మద్యం షాపు వలన ఇక్కడి ప్రజలు ఎంతో అశాంతి, అలజడి అభద్రతా భావంకు గురియైవున్నారు. అట్టి పరిస్థితి పునరావృతం కాకుండా సహృదయంతో సంబందిత అధికారులు సదరు వైను షాపు ఏర్పాటును నిలిపివేయ వలసినదిగా మా కళుగోలమ్మపేట వాస్తవ్యులు ముక్త కంఠముతో వేడుకుంటున్నాము అని 33,34 వార్డ్ ప్రజలు కోరుకొంటూఉన్నాం .

## చికిత్స పొందుతున్న మహిళలను పరామర్శించిన డి.ఎస్.పి

కావలి, పెన్ పవర్, ఫిబ్రవరి, 05 : నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం బిట్రగుంట విశ్వనాథ పురం కేసులో గాయపడిన మహిళను డిఎస్పి పరామర్శచించారు. పెద్ద మెట్ల కరుణాను నెల్లూరు నారాయణ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆమెను గురువారం నాడు కావలి డి.ఎస్.పి శ్రీధర్ పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు.

## 2వ వార్డు లో జోరుగా ప్రచారం కోసికే రాజశేఖర్!! కాంగ్రెస్ అభ్యర్థి

పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
అందోల్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ బల పరచిన అభ్యర్థి కోసికే రాజశేఖర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులను ఆదరించి గెలిపించండి వార్డు లో వున్నా సమస్య లను పరిష్కరించడానికి కృషి చేస్తాను ప్రజల సమస్య లకై పోరాడుతున్నా కోసికే రాజశేఖర్ ప్రజల ఆశిశులే మాకు అండ దండ ఆదరించండి అండ గా వుంటా అందోల్ మండల్ జోగిపేట పట్టణం ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రచారం చేస్కుంటూ ప్రతి సమస్య ను తెలుసుకోవటం ప్రతి విషయాన్నీ మంత్రి దృష్టిలో పెట్టి సమస్యలన్ని తీర్చ దానికి మీ ముందుకు వస్తున్నా మన ఇంటి బిడ్డ కోసికే రాజశేఖర్ అన్నం పెట్టిన రైతన్న కుటుంబం లో జన్మించిన అభ్యర్థి కీ ఈ వార్డు కు సంబందించిన అనగా 2వ వార్డు కు సంబదించిన సమస్య లను తెలుసుకుంటు మన మంత్రి వర్యులు దామోదర్ దృష్టి కీ తీసుకు వెళ్లి పరిష్కారిస్తానని హామీ ఇస్తూ 2వ వార్డు లో భారీ మెజారిటీ తో గెలిపించి మన మంత్రి కీ బహుమతి గా ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నాను మీ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుకే వేసి గెలిపిస్తారని ప్రార్థిస్తూన్నాను అని కోసికే రాజశేఖర్ కోరారు.

## ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు క్రాంతి

జహీరాబాద్ పెన్ పవర్, ఫిబ్రవరి, 05 : సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు జరగనున్న ఈ నేపథ్యంలో జహీరాబాద్ పట్టణం లో బరిలో ఉన్న బీజేపీ అభ్యర్థుల 26 వార్డు, 36 వార్డు, 37వార్డులో ప్రచారం జోరుగా సాగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు క్రాంతి కిరణ్ ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి, వార్డు ఓటర్లతో ముఖా ముఖి సమావేశం లో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పారదర్శక పాలన, మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, ప్రజా సంక్షేమం పథకాలు వంటి అంశాలపై బీజేపీ విధానాలను ప్రజలకు వివరించారు. ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది

## 12 వ వార్డులో గెలుపు ఖాయమన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత

సదాశివ పేట్) పెన్ పవర్, ఫిబ్రవరి, 05 :
సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు నందు ఉదయం 10:00 నుండి తమ వార్డు ప్రజలందరితో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత రాజు ఇంటింటా తిరుగుతూ గత కాలంలో తాము చేసినటువంటి సేవల గురించి ప్రజలకు తెలియపరుస్తూ తమ ప్రచారాన్ని కొనసాగించారు. రానున్న రోజులలో 12వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని తమ ఓటరరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. అపోజిషన్ వారు గత 20 సంవత్సరాల నుండి పదవిలో ఉన్నా కూడా వార్డు ప్రజలను పట్టించుకోలేరని ఇప్పటికే ప్రజలు వారిపై విసుగుచెంది మా వెంటే ఉన్నారని తెలియపరిచారు. పులి మామిడి మమత మాట్లాడుతూ మీకందరికి తెలుసు మేము మన వార్డులో ఇప్పటికే ఎన్ని పనులు చేశామో గమనించండి. అప్పుడు మేము అధికారంలో లేనప్పటికి మేము ఎన్నో పనులను చేశామని, ఇప్పుడు మా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని, అందుకోసమే నన్ను భారీ మెజారిటీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా మా నాయకులు తూర్పు నిర్మల జగ్గారెడ్డి గార్ల సహాయ సహకారాలతో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని పులి మామిడి మమత ప్రజలకు హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, కంది కృష్ణ, 12వ వార్డు ఇంచార్జ్ వడ్ల బింబధర్ చారి, మైనారిటీ సోదరులు ఎగ్బాల్, చోటు, సత్తార్, ఫయాజ్, జబ్బార్, ఇసుబ్, ఖర్చర్ల హరీష్, నరేష్, రాగం అనిల్, చిన్న, గుణాకర్, ఆంజనేయులు, రాము, ఇహాకీల్ ఫహీం, మాణిక్యం, పరమదాసు, అఖిల్, మనోజ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అమరావతి ఓఆర్ఆర్ 250 అడుగులు...

**అమరావతి, ఫిబ్రవరి 5,పెన్ పవర్** ఏపీ రాజధాని అమరావతికి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ జరుగుతోంది. గత నెలలో నోటిఫికేషన్ జారీ చేసి భూమిని సేకరిస్తున్నారు.ఈ క్రమంలో ఓఆర్ఆర్ భూసేకరణ 140 మీటర్ల వెడల్పు బదులు 250 మీటర్ల వెడల్పు కోసం చేపడుతున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో రైతులు ఆందోళన వ్యక్తం చేయగా.. అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఆందోళన అవసరం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అన్ని జిల్లాలు కనెక్ట్ చేసేలా ఔటర్ రింగ్ రోడ్డు రాబోతోంది. అమరావతి ఓఆర్ఆర్‌కు సంబంధించి భూసేరణ ప్రక్రియ కూడా చేపట్టారు. గుంటూరు, పల్నాడుతో పాటుగా ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భూసేకరణ చేపట్టారు. అయితే ఓఆర్ఆర్‌ను 140 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తారని ప్రతిపాదించారు. అయితే అమరావతి ఔటర్‌కు సంబంధించిన గెజిట్‌లో మాత్రం 250 మీటర్లుగా పేర్కొన్నారట. దీంతో రైతులు అధికారుల్ని అడిగి క్లారిటీ తీసుకుంటున్నారట.. 250 మీటర్లు ముందు జాగ్రత్త మాత్రమేనని.. ఓఆర్ఆర్‌ను మాత్రం 140 మీటర్ల వెడల్పుతోనే నిర్మిస్తామని అధికారులు చెబుతున్నారట.

మామూలుగా అధికారులకు 3ఏ నోటిషికేషన్ ప్రక్రియ పూర్తి చేయకుండా భూమి సర్వేకు హక్కు ఉండదు అంటున్నారు. అప్పుడు కొలతలు తీసి హద్దులు వేయలేరని.. జీపీఎస్‌పై ఆధారపడాలి అంటున్నారు. జీపీఎస్‌ను 140 మీటర్ల వెడల్పు ప్రామాణికంగా తీసుకుని హద్దులు నిర్ణయిస్తే.. కొన్ని చోట్ల 5 నుంచి 10 మీటర్లు తేడా వస్తుంది అంటున్నారు. అదే జరిగితే ఈ ప్రక్రియ మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తుందని.. ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందంటున్నారు. అందుకే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గెజిట్ నోటిఫికేషన్‌లో 250 మీటర్లుగా పేర్కొన్నారట. భూసేకరణకు సంబంధించి అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత సర్వే పూర్తి చేసిన అనంతరం 140 మీటర్లకే కొలత వేసి సరిహద్దులు వేస్తారు. ఆ మేరకు మాత్రమే భూమిని కూడా తీసుకుంటారు.. ఈ అంశాలను తుది నోటిఫికేషన్‌లో పొందుపరుస్తారని చెబుతున్నారు. ఎవరికి ఆందోళన అవసరం లేదంటున్నారు.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని నాలుగు మండలాల్లోని గ్రామాల్లో భూసేకరణ కోసం గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేశారు. అందులో ఓఆర్ఆర్ 140 బదులుగా 250 మీటర్ల భూసేకరణ ఉంటుందని పేర్కొన్నారు. అందుకే రైతులు ఒకింత ఆందోళనలో ఉన్నారట. 140 కాకుండా 250 తీసుకుంటే తాము నష్టపోతామన్నది రైతుల వాదన.. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన అవసరం లేదంటున్నారు. రైతులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదని.. 140 మీటర్ల భూమి మాత్రమే తీసుకుంటామన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అరవ బలిపశువు అయ్యారా...

**కడప, ఫిబ్రవరి 5, పెన్ పవర్:** రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం వెనక కుట్ర జరిగిందన్న ప్రచారం జరుగుతుంది. అరవశ్రీధర్ చేసింది తప్పే. వివాహిత మహిళతో సంబంధాన్ని కొనసాగించడాన్ని ఎవరూ అంగీకరించరు. అలాగే మహిళ కూడా ఎమ్మెల్యే కావడంతో అరవ శ్రీధర్ అంటే ఇష్టపడి దగ్గరయ్యారు. అయితే వీరు విడిపోవడానికి అనేక కారణాలు వినిపిస్తున్నాయి. అరవ శ్రీధర్ వ్యవహారంపై లైంగిక వేధింపులు రావడంతో జనసేన పార్టీ వెంటనే త్రిసభ్య కమిటీని నియమించింది. నిన్న విచారణ కూడా పూర్తి చేసింది. నివేదిక ఏమిస్తుందన్నది చూడాలి. అయితే అరవ శ్రీధర్ వ్యవహారంలో కొత్త కోణం బయటపడుతుంది. ఎస్సీ యువకుడు కావడంతో కొందరు కావాలనే తమ పట్టు నుంచి జారి పోతారని భావించి ఇద్దరి మధ్య గ్యాప్ క్రియేట్ చేశారంటున్నారు.జనసేన నేత, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై పోలీసు కేసు కూడా నమోదయింది. ఓ మహిళా ఉద్యోగి లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం సంచలనం కలిగించింది. మరొకవైపు అరవ శ్రీధర్ ను సదరు మహిళ పాతిక కోట్ల రూపాయలు డిమాండ్ చేసి బెదిరించిందని ఆరోపణలు కూడా వినిపించాయి. ఓ మహిళ మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసినా అరవ శ్రీధర్ పై కేసు నమోదు చేయలేదని విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఎట్టకేలకు అరవ శ్రీధర్ పై కేసు నమోదైంది. తిరుపతి జిల్లా ఎస్పీకి ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కూడా ఈ కేసులో దర్యాప్తును వేగంగా కొనసాగించి వాస్తవాలు బయటకు తీసుకు వచ్చే అవకాశాలున్నాయి.అయితే సాధారణంగా ఎస్సీ నియోజకవర్గం అంటే అగ్ర కులాల పెత్తనం ఉంటుంది. దాదాపు అన్ని ఎస్సీ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అదే పరిస్థితి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనూ ఎస్సీ ఎమ్మెల్యేలపై అగ్రవర్ణాల నేతల పెత్తనం ఎక్కువగా కనపడేది. కొందరు ధైర్యంగా ఎదురుతిరుగుతారు. చాలా మంది ఎమ్మెల్యే పదవి చాలు అని మౌనంగా ఉంటారు. అరవ శ్రీధర్ కు రైల్వే కోడూరులో అసలు పనే లేదట. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ అసలు పెత్తనం చేసేది మాత్రం టీడీపీకి చెందిన నేతగా చెబుతున్నారు. అతని కనుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతుంది. ఇద్దరు కలసి ఉండాలని భావించినా ఆ మహిళ అరవ శ్రీధర్ కు తోడుగా ఉంటే తమ పనులు చెల్లుబాటు కావని భావించి ఇద్దరినీ దూరం చేశారంటున్నారు. తొలి నుంచి అరవ శ్రీధర్ ఆ కుటుంబానికి సేవకుడిగానే ఉంటున్నారన్నది టాక్.గత ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ రైల్వే కోడూరు నియోజకవర్గం అభ్యర్థిగా యనమల భాస్కరరావును బహిరంగంగానే ప్రకటించారు. యనమల భాస్కర్ రావు స్వతంత్రంగా ఆలోచించే వ్యక్తి కావడంతో అతను ఎమ్మెల్యే అయితే తమ పనులు సాగవని భావించి టీడీపీ నేత ఒకరు చక్రం తిప్పి చివరి నిమిషంలో వైసీపీలో ఉన్న అరవ శ్రీధర్ ను జనసేనలోకి చేర్పించి టిక్కెట్ ఇప్పించారంటున్నారు. అరవ శ్రీధర్ ఏ ప్రారంభోత్సవం, శంకుస్థాపన, ప్రభుత్వ కార్యక్రమాల్లోనైనా నాలుగో స్థానంలోనే ఉంటారని చెబుతున్నారు. ఆ టీడీపీ నేత కుటుంబంలోని ముగ్గురు ముందు వరసలో ఉంటారు. పనిపాటా లేక ఈ యువతికి దగ్గరయ్యారన్నది అందుతున్న సమాచారం మేరకు తెలుస్తోంది. ఆ యువతి చదువుకున్నది కావడంతో తమకు ఇబ్బందిగా మారుతుందని భావించి టీడీపీ నేత ఇద్దరినీ దూరం చేయడంతోనే ఈ వివాదం రచ్చకెక్కిందంటున్నారు.

## పార్టీ నిర్మాణంపై ఫోకస్

**విజయవాడ, ఫిబ్రవరి 5, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గత పాలనలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నంలో పడ్డారు. పార్టీ నిర్మాణం పై ఆయన ఫోకస్ పెట్టినట్లు పార్టీలో ప్రచారం జరుగుతుంది. గత ఎన్నికలలో ఓటమి పాలయి పదకొండు సీట్లకు పరిమితమయిన నాటి నుంచి జగన్ నోట కార్యకర్తల మాట పదే పదే వినిపిస్తుంది. ఒకరకంగా జగన్‌కు జ్ఞానోదయం అయింది. నియోజకవర్గాల వారీగా నేతలు అనుసరిస్తున్న తీరును ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్న జగన్ త్వరలోనే నియోజకవర్గానికి కార్యకర్తలతో కమిటీలు వేయాలని నిర్ణయించారని తెలిసింది. కార్యకర్తలకు ఇక ఐడి కార్డు, ఇన్స్యూరెన్స్ కల్పించనున్నారు. కార్యకర్తల్లో ఉన్న నిరాశను పారదోలాలంటే కార్యకర్తలను దగ్గరకు తీసుకునే ప్రయత్నాన్ని మొదలు పెట్టారన్నారు.వైఎస్ జగన్ ఎప్పుడూ తన బొమ్మతోనే గెలవాలని భావిస్తుంటారు. తన వల్లనే అధికారంలోకి రావాలని కోరుకుంటారు. 2019 ఎన్నికలలో పాదయాత్రతో అది జరిగినా, 2024 ఎన్నికల్లోనూ అదే మైండ్ సెట్ తో వెళ్లడంతో దారుణ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా కార్యకర్తల సమాశాలను జరిపింది లేదు. ప్లీనరీ ఏదో ఒకసారి తప్పించి అసలు నిర్వహించలేదు. క్యాడర్ తో కలవడం, వారితో కలసి భోం చేయడం వంటి పనులకు దూరంగా ఉన్నారు. టీడీపీ మహానాడు నిర్వహించేది కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికే. జెండా పట్టుకునే వారికి కనీసం ఏడాదికి ఒకసారి అయినా పలకరించాలన్న ధ్యాసను జగన్ మర్చిపోవడం వల్లనే మొన్నటి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడే వారు లేకపోయారుఇక అధికారంలో ఉన్న ఐదేళ్లు పార్టీ కార్యాలయం వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఓటమి తర్వాత గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితి అర్థమయింది. నేతలు బయటకు రావడం లేదు. ధైర్యంగా వచ్చే కార్యకర్తలు సయితం నిర్లక్ష్యానికి గురి కావడంతో దూరంగా ఉన్నారు. వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకున్న జగన్ ఇక కార్యకర్తలకు పెద్దపీట వేయాలని నిర్ణయించారు. పోలింగ్ బూత్ లను కార్యకర్తలతోనే నియమించాలని నిర్ణయించారు. వారికి అన్ని రకాల సదుపాయాలను పార్టీ పరంగా కల్పించాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఇక మరొకవైపు అభ్యర్థుల ఎంపికపై కూడా టీడీపీ తరహాలోనే తన నిర్ణయం కాకుండా కార్యకర్తలు, ఐవీఆర్ఎస్ ద్వారా జనాభిప్రాయాన్ని తీసుకోవాలని జగన్ నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం మీద జగన్ కార్యకర్తలకు చేరువయ్యే ప్రయత్నాలు ఎంత వరకూ ఫలిస్తాయన్నది మాత్రం కాలమే సమాధానం చెబుతుంది.

## అంబటి అరెస్ట్ - వైసీపీ ప్లాన్ బి?

**గుంటూరు, ఫిబ్రవరి 5, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు ఎవరికీ అర్థం కానంత గజిబిజిగా మారాయి. కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ కల్తీ అంశంపై సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, అసలు నెయ్యే వాడలేదని చెప్పడం, మాజీ టీటీడీ అధికారుల పేర్లు బయటకు రావడం వైసీపీని డిఫెన్స్‌లో పడేసింది. అదే సమయంలో జంతువుల కొవ్వులేదన్న అంశం ఆధారంగా ఎదురుదాడి ప్రారంభించింది. ఈ సమయంలో హఠాత్తుగా రాజకీయం మారిపోయింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు వంటి నేతలు ఉద్దేశపూర్వకంగా అత్యంత అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించడం ప్రారంభించారు. ఇదంతా ఓ డైవర్షన్ గేమ్‌గా కనిపిస్తోంది. అంబటి రాంబాబు కారులో కూర్చుని మీడియా ప్రతినిధిని పిలిపించుకుని మరీ బూతులు తిట్టడం యథాలాపంగా జరిగింది కాదని స్పష్టమవుతోంది. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రభుత్వం కచ్చితంగా స్పందిస్తుందని, అరెస్టులు జరుగుతాయని వారికి ముందే తెలుసు. అరెస్టు జరిగినప్పుడు దాన్ని రాజకీయ కక్ష గా చిత్రించడం, కాపు సామాజికవర్గ కార్డును వాడటం ద్వారా వైసీపీ తన క్యాడర్‌లో మళ్లీ ఊపు తీసుకురావాలని చూస్తోంది. అంబటిని 14 రోజుల రిమాండ్‌కు పంపడం, ఆయనపై 16కు పైగా కేసులు నమోదు కావడం ద్వారా ఒక రకమైన పొలిటికల్ విక్టిమైజేషన్ ఇమేజ్‌ను సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది.వైసీపీ నేతలు సృష్టించిన ఈ బూతుల డైవర్షన్ ట్రాప్‌లో పడకుండా కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. అరెస్టులు, దాడుల వల్ల టాపిక్ మారుతోందని గమనించిన చంద్రబాబు నాయుడు, వెంటనే తన నేతలను అలర్ట్ చేశారు. చర్చను మళ్లీ లడ్డూ అంశంపైకే తీసుకువచ్చేలా మంగళవారం కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేవలం సిట్ నివేదికకే పరిమితం కాకుండా, అందులోని లోపాలను , అసలు సూత్రధారులను పట్టుకోవడానికి ఒక ప్రత్యేక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీని ద్వారా వైసీపీ బూతుల డైవర్షన్ ప్లాన్‌ను చెక్ పెట్టి, మళ్లీ లడ్డూ అస్త్రంతోనే వారిని డిఫెన్స్‌లోకి నెట్టింది.ఏపీ రాజకీయాల్లో ఈ మలుపులు అంతా ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారమే సాగుతున్నట్లు కనిపిస్తోంది. వైసీపీ తరపున ప్లాన్ చేస్తున్నది ఎవరో కానీ.. చర్చను లడ్డూ కల్తీ వంటి సెంటిమెంట్ ఇష్యూ నుంచి రాజకీయ ప్రతీకారం ఇష్యూలోకి మార్చడంలో కొంతవరకు సక్సెస్ అయ్యారు.

# రాజ్యసభకు చిరంజీవి...?

**విజయవాడ, ఫిబ్రవరి 5, పెన్ పవర్:**
ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి 20 నెలల పాలన పూర్తి చేసుకుంది. ప్రజల్లో ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే టిడిపి శ్రేణులు గట్టిగానే ఢీకొడుతున్నాయి. వారితో పోల్చుకుంటే జనసేన నేతలు స్పందించడం లేదు. దీనిపైనే చర్చ నడుస్తుండగా పార్టీ శ్రేణులకు గట్టి సంకేతాలు పంపారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య కీలక రాజకీయ చర్చలు జరిగాయి. లడ్డూ వివాదం నేపథ్యంలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో అనుసరించాల్సిన అంశాలపై వారిద్దరి మధ్య చర్చ సాగింది. సహజంగానే ఇద్దరు నేతల ఏకాంత భేటీ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి అయి ఉంటుంది. మరోవైపు ఇటీవల పవన్ ఢిల్లీ వెళ్లి వచ్చారు. దీంతో ఇద్దరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.తిరుమల లడ్డూ తయారీకి సంబంధించి వాడిన నెయ్యిలో వైసిపి హయాంలో జంతు కొవ్వు కలిసిందన్నది ప్రధాన ఆరోపణ. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం గత కొద్ది నెలలుగా విచారణ చేపట్టింది. ఇటీవల కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు సిబిఐ ల్యాబ్ నిర్ధారణ అంటూ ఒక విషయం బయటపడింది. ఆ నెయ్యిలో జంతు కొవ్వు కలపలేదన్నది ఒక వాదన. వాడినది మాత్రం ఆవు పాలతో తయారు చేసిన నెయ్యి కాదని.. కొన్ని రసాయనాల మిశ్రమాలతో తయారు చేసింది అంటూ మరో వాదన. ఈ విషయంలో అధికార విపక్షాల మధ్య గట్టి ఫైట్ నడుస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిసాయి. దానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాప ప్రక్షాళన యాత్ర చేపట్టింది. అందులో భాగంగా మాజీమంత్రి అంబటి రాంబాబును టిడిపి శ్రేణులు అడ్డగించాయి. ఈ క్రమంలో ఆయన సీఎం చంద్రబాబుపై బూతు వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్టు జరిగింది. ఈరోజు అంబటి కుటుంబ సభ్యులను జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. అయితే ఈ ఎపిసోడ్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.అయితే ఇటీవల ఢిల్లీ వెళ్లి వచ్చారు పవన్ కళ్యాణ్. కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో పెండింగ్



ప్రాజెక్టులపై చర్చించారు. అయితే హోం శాఖ మంత్రి అమిత్ షాను కలవడం మాత్రం కొత్త చర్చకు దారితీసింది. రాజ్యసభ పదవి కోసమే పవన్ ఢిల్లీ వెళ్లారని ప్రచారం జరిగింది. ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని.. టిడిపికి చెందిన సానా సతీష్ పదవీ విరమణ చేయనున్నారు. గతంలో నాలుగు రాజ్యసభ పదవులకు గాను.. బిజెపి, టిడిపి రెండు పదవులు చొప్పున తీసుకున్నాయి. జనసేనకు రాజ్యసభలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేదు. అందుకే ఈసారి తమకు చాన్స్ ఇవ్వాలని కోరేందుకు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లినట్లు ఒక ప్రచారం అయితే మాత్రం జరిగింది.అయితే ఈరోజు సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ రాజ్యసభ పదవుల కోసమేనన్న చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేనకు ఒక రాజ్యసభ పదవి ఖాయమని తెలుస్తోంది. ప్రధానంగా లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ చిరంజీవి పేరు తెరపైకి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చిరంజీవిని రాజ్యసభకు పంపితే జరిగే లాభనష్టాలు గురించి వారిద్దరూ చర్చించుకున్నట్లు కూడా టాక్ నడుస్తోంది. గతంలో కూడా చిరంజీవి విషయంలో రకరకాల ప్రచారాలు జరిగాయి. వైసిపి కూడా చిరంజీవిని రాజ్యసభకు ప్రమోట్ చేయాలని ప్రయత్నించినట్లు ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు మరోసారి పవన్ చిరంజీవిని రాజ్యసభకు పంపిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే రాజకీయాలకు దూరంగా.. సినిమాల్లో బిజీగా ఉన్నారు చిరంజీవి. అందుకే ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందనేది తెలియాలి.

# లాభాల్లోకి వైజాగ్ స్టీల్ ప్లాంట్

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 5, పెన్ పవర్:**
విశాఖ ఉక్కు మళ్లీ లాభాల్లోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అందించిన ఊతం విశాఖ స్టీల్ ప్లాంట్ ను లాభాల దిశగా పయనింప చేసేందుకు దోహదపడింది. ఏడాదిన్నరలో అనూహ్య ప్రగతి సాధించిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ 2026 జనవరిలో యాభై నాలుగు కోట్ల లాభాన్ని ఆర్జించింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిరంతరం అందిన సహకారంతో గతంలో ఎదుర్కొన్న నష్టాల నుంచి బయటపడిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రస్తుతం రోజుకు 19,401 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేస్తోందని ఆ ప్లాంట్ సీఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. 2024-25 రెండో త్రైమాసికంలో రోజుకు కేవలం 9,215 టన్నుల హాట్ మెటల్ ను మాత్రమే ఉత్పత్తి చేయగలిగామని తెలిపారు. ప్రస్తుతం మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లు పూర్తిగా పని చేస్తుండటంతో ఉత్పత్తి భారీగా పెరిగిందని అధికారులు సీఎంకు తెలియచేశారు. స్టీల్ ప్లాంట్ కెపాసిటీ యుటిలైజేషన్ లో రికార్డు స్థాయిలో 94 శాతానికి చేరుకుందని తెలిపారు. గత ఏడాది 45 శాతం మాత్రమే ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేయగలిగామని అన్నారు. పన్నులు, విద్యుత్ బకాయిలు, నీటి సరఫరా లాంటి వేర్వేరు అంశాల్లో రాష్ట్ర




ప్రభుత్వం అందించిన సహకారంతో ఆర్థికంగా నష్టాల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల దశకు చేరుకుందని వివరించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.11,440 కోట్ల సాయంతో స్టీల్ ప్లాంట్ నిలదొక్కుకుని మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పారు. 2026 జనవరిలో రూ.54 కోట్లు లాభాన్ని ఆర్జించగలిగామని తెలియచేశారు. ప్రస్తుతం ఆర్ఐఎన్ఎల్ కు క్రెడిట్ రేటింగ్ కూడా పెరిగినట్టు స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి అన్ని విభాగాల్లోనూ నూతన విధానాలను ప్రవేశపెట్టి స్టీల్ ప్లాంట్ ను మరింత బలోపేతం

చేయాలని అధికారులకు సూచించారు. కార్మికుల, ఉద్యోగులు, అధికారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే ఈ విజయం సాధ్యం అయ్యింది అన్నారు. విశాఖ స్టీల్ అంటే ప్రసిద్ధి అని దానిని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వంతో పాటు ఉద్యోగులు కూడా తీసుకోవాలని సూచించారు.

## పాక్ వచ్చినా రాకున్నా.. మేము కొలంబో వెళ్తున్నాం..
# సైలెన్స్ బ్రేక్ చేసిన టీమిండియా కెప్టెన్ సూర్య




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్ లో ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ ల విషయంలో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శ్రీలంకలో ఇండియా, పాక్ మ్యాచ్ లను షెడ్యూల్ చేసింది ఐసీసీ. అయినప్పటికీ.. తాము ఇండియాతో గేమ్ ను బాయ్ కాట్ చేస్తున్నట్లు పాక్ ప్రకటించడంతో అప్పటి నుంచి అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. ఈ అంశంపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలిసారి స్పందించాడు. తాము ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాడు. టోర్నమెంట్ కు ముందు ఏర్పాటు చేసిన కెప్టెన్స్ మీట్ సందర్భంగా.. పాక్ తో ఆడటానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పాడు. పాకిస్తాన్ ఆడటానికి సిద్ధంగా లేకున్నా తాము మాత్రం కొలంబో వెళ్తున్నట్లు స్పష్టం చేశాడు. అందుకోసం టికెట్లు కూడా బుక్ చేసుకున్నట్లు తెలిపాడు. మా మైండ్ సెట్ క్లియర్ గా ఉంది.. ఆడమని మేము చెప్పలేదు. అలా చెప్పింది వాళ్లు.. మా ఫ్లైట్స్ బుక్కయ్యాయి.. కొలంబో వెళ్తున్నాం.. ముందుగా యూఎస్ఏ, కెనడా తర్వాత కొలంబో కు వెళ్తాం.. అంటూ క్లారిటీ ఇచ్చాడు సూర్య. పాకిస్తాన్ జట్టు తమ షెడ్యూల్డ్ గ్రూప్ మ్యాచ్‌లో పాల్గొనడంపై అనిశ్చితి ఉన్నప్పటికీ, రాబోయే ు20 ప్రపంచ కప్ 2026 కోసం తమ జట్టు సన్నాహాలు మారలేదని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ టోర్నమెంట్‌లో గ్రూప్ స్టేజ్ లో ఇండియా

నాలుగు మ్యాచ్‌లు ఆడుతుంది . 2026 ఫిబ్రవరి 7న ముంబైలో అమెరికాతో తమ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 12న న్యూఢిల్లీలో నమీబియాతో తలపడుతుంది. ఈ రెండు మ్యాచ్ లు తర్వాత.. అత్యంత ఆసక్తి కలిగిన మ్యాచ్.. ఫిబ్రవరి 15న కొలంబోలో పాకిస్తాన్‌తో జరగనుంది, ఫిబ్రవరి 18న అహ్మదాబాద్‌లో నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్ తో గ్రూప్ మ్యాచ్ లు ముగుస్తాయి. గ్రూప్ స్టేజ్ తర్వాత, ప్రతి గ్రూప్ నుండి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సూపర్ 8 కు చేరుకుంటాయి, అక్కడ వాటిని నాలుగు గ్రూపులుగా విభజించారు. ఆ గ్రూపుల నుండి టాప్ లో నిలిచిన జట్లు సెమీ-ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు రెండూ ముందుకు సాగితే, ఫైనల్‌లో తిరిగి మ్యాచ్ జరిగే అవకాశం ఉంది. అయితే, అలాంటి సందర్భంలో పాక్ పాల్గొంటుందా లేదా అనే దానిపై పాకిస్తాన్ వైఖరి ఇంకా అస్పష్టంగా ఉంది.

# టీ20 వరల్డ్ కప్ వివాదం... పాక్ ప్రధానికి థ్యాంక్స్ చెప్పిన బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు

### భారత్‌తో మ్యాచ్ బహిష్కరణ నిర్ణయంపై పాక్‌కు బంగ్లాదేశ్ ధన్యవాదాలు

### బంగ్లాదేశ్‌కు మద్దతుగా భారత్‌తో మ్యాచ్ ఆడబోమని స్పష్టం చేసిన పాక్ ప్రధాని

### టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను తొలగించడాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం

### పాకిస్థాన్ నిర్ణయంపై ఐసీసీ తీవ్ర హెచ్చరిక, పునరాలోచించుకోవాలని సూచన




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను తొలగించినందుకు నిరసనగా, భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరించాలని పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయంపై బంగ్లాదేశ్ యువజన, క్రీడల సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ హర్షం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఫేస్‌బుక్‌లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. పాక్ ప్రధాని వ్యాఖ్యలను ఆసిఫ్ నజ్రుల్ తన పోస్ట్‌లో ఉటంకించారు. "టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్‌ను తొలగించినందుకు నిరసనగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలని మా దేశం నిర్ణయించింది. క్రీడా మైదానంలో రాజకీయాలు ఉండకూడదు. మేం బంగ్లాదేశ్‌కు పూర్తిగా మద్దతుగా నిలవాలి" అని షెహబాజ్ షరీఫ్ బుధవారం ఇస్లామాబాద్‌లో జరిగిన కేబినెట్ సమావేశంలో అన్నట్లు నజ్రుల్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్‌తో జరగాల్సిన గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లో పాల్గొనబోమని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, పాక్ నిర్ణయంపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తీవ్రంగా స్పందించింది. ఇలా ఎంపిక చేసిన మ్యాచ్‌లలో మాత్రమే పాల్గొనడం ప్రపంచ క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని హెచ్చరించింది. ఈ నిర్ణయం పాకిస్థాన్ క్రికెట్‌పై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని, పీసీబీ పునరాలోచించుకోవాలని ఐసీసీ సూచించింది. భద్రతా కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం నిరాకరించడంతో, ఆ జట్టును టీ20 ప్రపంచకప్ నుంచి తప్పించారు. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలన్న బంగ్లా విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించింది. దీంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌ను టోర్నీలోకి తీసుకున్నారు.

# బ్యాట్ పట్టుకోవటం తెలియని వాళ్లు క్రికెట్ కమిటీల్లో ఉంటారా.. ఉండాల్సింది మాజీ క్రికెటర్లు కదా



**హైదరాబాద్ పెన్ పవర్:** కనీస అనుభవం లేని వ్యక్తులు క్రీడా సంస్థలను నిర్వహించడంపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. అసలు బ్యాట్ ఎలా పట్టుకోవాలో తెలియని వారు కాకుండా రిటైర్డ్ క్రికెటర్లు, అనుభవం ఉన్న వారు క్రికెట్ కమిటీలకు నాయకత్వం వహించాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. 2026, జనవరి 6న జరగాల్సిన మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ) ఎన్నికలపై బాంబే హైకోర్టు స్టే విధించింది. బంధుప్రీతి, తమకు అనుకూలంగా ఉన్నవారికే పదవులు కట్టబెడుతున్నారంటూ హైకోర్టు ఎన్నికలను నిలిపేసింది. దీంతో బాంబే హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎంసీఏ, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జోయ్‌మల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలిలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. బాంబే హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. ఈ సందర్భంగా సీజేఐ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌లో సభ్యుల సంఖ్యను ఎందుకు ఒకేసారి భారీగా పెంచారని ప్రశ్నించారు. ఎంసీఏ తన సభ్యత్వాన్ని 300కి విస్తరించాలనుకుంటే.. ఆ స్థానాల్లో అంతర్జాతీయ రిటైర్డ్ ఆటగాళ్ల, అనుభవజ్ఞులను నియమించాలని సూచించారు. ఆటగాళ్ల వల్లే క్రీడా సంఘాలు ఉన్నాయని.. నిర్వాహకుల వల్ల కాదని చురకలంటించారు. అసలు బ్యాట్ ఎలా పట్టుకోవాలో తెలియని వారు కాకుండా రిటైర్డ్ క్రికెటర్లు, అనుభవం ఉన్న వారు క్రికెట్ కమిటీలకు నాయకత్వం వహించాలని సూచించారు. పిటిషనర్లు తమ పిటిషన్లను ఉపసంహరించుకోవడానికి అనుమతించిన సుప్రీంకోర్టు.. బాంబే హైకోర్టులోనే ఈ కేసు తేల్చుకోవాలని సూచించింది.

**అసలు వివాదం ఇదే:**

2026 ప్రారంభంలో సుమారు 400 మంది కొత్త సభ్యులను ఎంసీఏ హడావిడిగా చేర్చుకున్నట్లు వార్తలు రావడంతో ఈ వివాదం మొదలైంది. ఎంసీఏ ఎన్నికలకు ముందు మోసపూరితంగా 400 మంది చేర్చుకున్నారని ఆరోపిస్తూ భారత మాజీ క్రికెటర్, బీజేపీ నాయకుడు కేదార్ జాదవ్ బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఎంసీఏలో కొత్తగా చేరిన వారిలో చాలామంది ఎన్సిపి-ఎస్పీ ఎమ్మెల్యే రోహిత్ పవార్ దగ్గరి బంధువులు, వ్యాపార సహచరులు ఉన్నారని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి బాంబే హైకోర్టు.. 2026, జనవరి 6న జరగనున్న ఎంసీఏ ఎన్నికలపై స్టే విధించింది.



నికితా శర్మ సొగసైన చీర లుక్ ఆన్‌లైన్‌లో హృదయాలను గెలుచుకుంది

# వారణాసి.. 'కుంభ' ఉద్దేశమేమిటి?





త్రిప్తి డిమ్రీ ఆరెంజ్ దుస్తులలో గ్రేస్‌ను ప్రసరిస్తుంది

దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న వారణాసి మూవీలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ యాక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. వారణాసిలో ఆయన కుంభ రోల్ లో కనిపించనున్నారు. ఇప్పటికే పృథ్వీరాజ్ కు సంబంధించిన ఫస్ట్ లుక్ ను మేకర్స్ రిలీజ్ చేయగా.. అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఆయన రోల్ పై బజ్ కూడా క్రియేట్ అయింది. అయితే వారణాసి టీమ్ తో ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పృథ్వీరాజ్ సుకుమారన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన కెరీర్ లో కుంభ పాత్ర.. విభిన్నమైన రోల్ గా చెప్పారు. ఎవరూ అంచనా వేయలేనిదని పేర్కొన్నారు. పూర్తిగా గ్రే షేడ్స్ తో తన క్యారెక్టర్ సాగుతుందని చెప్పిన ఆయన.. సినిమాలో ఎప్పుడు ఏం చేస్తానో ప్రేక్షకులు ఊహించలేని విధంగా జక్కన్న పాత్రను డిజైన్ చేసినట్లు వెల్లడించారు. ఆ తర్వాత.. వారణాసి కాకుండా కెరీర్ లో ఎక్కువగా నేర్పిన సినిమా ఏది అని హోస్ట్ అడిగిన ప్రశ్నకు పృథ్వీరాజ్ వెంటనే.. ది గోట్ లైఫ్ మూవీ అని ఆన్సర్ ఇచ్చారు. ఆ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమని చెప్పిన ఆయన.. నటుడిగా చాలా నేర్పిందని చెప్పారు. అదే పలుమార్లు రిపీట్ చేసిన పృథ్వీరాజ్.. ఆ చిత్రం ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోందని ప్రస్తావించారు. దీంతో ఒక్కసారిగా ఆ సినిమాపై నెట్టింట చర్చ మొదలైంది. నిజానికి.. పృథ్వీరాజ్ కెరీర్ లోనే ది గోట్ లైఫ్ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రమని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. బెన్నీ డానియల్ (బెన్యామిన్) రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఆ సినిమా తెరకెక్కింది. ఉత్తమ దర్శకుడిగా నేషనల్ అవార్డు అందుకున్న బ్లెస్సీ దర్శకత్వం వహించారు. అయితే సినిమా కోసం పృథ్వీరాజ్ సుకుమారన్ చాలా కష్టపడ్డారు. ఏకంగా 16 ఏళ్ల పాటు దీని కోసం శ్రమించారు. సినిమాలో నజీబ్ రోల్ లో ఒదిగిపోవడం కోసం ఏకంగా 31 కిలోల బరువు తగ్గారు. 72 గంటల పాటు భోజనం లేకుండా కేవలం మంచినీళ్లు మాత్రమే తాగి ఆయన షూట్ లో పాల్గొన్నారు. 2009లో ప్రకటించిన ఆ ప్రాజెక్ట్ 2018లో షూటింగ్ ప్రారంభమై, 2024లో థియేటర్లలో విడుదలైంది. దాదాపు 16 ఏళ్ల ప్రయాణం తర్వాత ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సర్వైవల్ థ్రిల్లర్ గా రూపొందిన బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి మంచి కలెక్షన్లు సాధించింది. పృథ్వీరాజ్ కష్టానికి ఫలితం దక్కిందని చెప్పాలి. అనేక మంది ఆయన యాక్టింగ్ పై ప్రశంసలు కురిపించారు. ఇప్పుడు హాలీవుడ్ మీడియా వేదికగా ది గోట్ లైఫ్ ఓటీటీలో పృథ్వీరాజ్ ఉందని చెప్పడం గమనార్హం కొంతమంది నెటిజన్లు దాన్ని ట్రోల్ చేస్తూ ప్రమోషన్ అంటున్నా.. మరికొందరు మాత్రం ఆయన కష్టానికి ఇది తగిన గుర్తింపును ప్రస్తావించారని అంటున్నారు. ఏదేమైనా కుంభ ఉద్దేశ్యం ఆయనకే తెలియాలి.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965